

...రేష్ ప్రొడక్షన్స్

87

రాముడు - భీముడు





85

దర్శకత్వం
చాణక్య

నిర్మాత
D.రామానాయుడు

అసోసియేట్ ప్రొడ్యూసర్
J.సుబ్బారావు

1

తా రా గ ణం

యన్. టి. రామారావు	-	జమున
యస్. వి. రంగారావు	-	యల్. విజయలక్ష్మి
రేలంగి	-	గిరిజ
రాజనాల	-	శాంతకుమారి
రమణారెడ్డి	-	సూర్యకాంతం
సీతారామ్	-	ఋష్యేంద్రమణి
లంక సత్యం	-	హేమలత (గెస్టు)
కె. యస్. రెడ్డి	-	కుచలకుమారి

గెస్టు ఆర్టిస్టు
మి క్కి లి నే ని

రాజారెడ్డి, జగ్గారావు, ఎ. యల్. నారాయణ, శ్రీకాంత్, గౌతమ్, సత్యం, సురభి సుబ్బారావు, కాకరాల, నారాయణ, పంచాక్షరి, రఘురాం, గాడి సత్యం, జె. రాధాకృష్ణమూర్తి, కామిక్ సుబ్బయ్య, మరియు ఆర్. రాజేశ్వరి.

స్టూడియో :
విజయా కంబైన్స్

పబ్లిసిటీ :
విజయ పబ్లిసిటీస్, విజయవాడ.

ప్లేబాక్ గాయకులు :
ఘం ట సా ల - పి. సు శీ ల
మా ధ వ పె ద్ది - జ మున రా ణి

ప్రొడ్యూసర్ :
రా మా నా యు డు

అసోసియేట్ ప్రొడ్యూసర్ :
జె. సు బ్బా రా వు

డైరెక్టర్ :
చా ణ క్య

రిలీజ్ :
విజయ

సాంకేతిక నిపుణులు

కథ, మాటలు	డి. వి. నరసరాజు.
పాటలు	సి. నారాయణరెడ్డి శ్రీ శ్రీ, కొసరాజు.
కెమేరా	అన్నయ్య
సంగీతం	పెండ్యాల
కళ	రాజేంద్రకుమార్
దుస్తులు	వి. యస్. గాంధీ
మేకప్:-	పీతాంబరం, నాగేశ్వరరావు, పోతరాజు, జి. సత్యం, సురేష్‌బాబు.
డ్యాన్సులు	చిన్ని & సంపత్
కూర్పు	కె. ఎ. మార్తాండ్
సాంగ్స్ రికార్డింగ్	జీవా, శివరాం, రంగస్వామి.
సౌండ్	కె. హరినాథ్
ప్రొడక్షన్ కంట్రోలర్	బి. చెంచురామయ్య
అసోసియేట్ డైరెక్టర్స్	అప్పారావు, బాపయ్య.
ఆఫీసు ఇన్‌చార్జి	జి. రాజేంద్రప్రసాద్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	వైకుంఠం
స్టంట్	సాంబశివరావు
అసిస్టెంటు	వై. యస్. నారాయణరావు
ఆపరేటివ్ కెమేరామన్	పోలు భాస్కరరావు

సహాయకులు

డైరెక్షన్ - ఎడిటింగ్	ఆత్మాచరణ్
కెమేరా	మాధవరెడ్డి, దొమ్మేటి.
సౌండ్	మధుసూదనరావు
మేకప్	సుబ్రమణ్యం
కళ	దిలీప్‌సింగ్
సంగీతం	రామారావు

సురేష్ ప్రొడక్షన్సు వారి

రాముడు - భీముడు

కథాసంగ్రహం

రాముడు జమీందారు బిడ్డ. ఐశ్వర్యం వుందిగాని అనుభవించే రాతలేదు. తల్లి చిన్నప్పుడే పోయింది. తండ్రి మళ్ళీ పెళ్ళి చేసుకుని - కొన్నాళ్ళకు చనిపోయాడు. ఆస్తిమీద అజమాయిషీకి - సవతితల్లి సోదరుడు పానకాలరావు వచ్చాడు. రాముడి అక్క సుశీలను పెళ్ళిచేసుకున్నాడు. తన విలాసాలకోసం రాముడి ఆస్తిని దుర్వినియోగం చేస్తున్నాడు. రాముణ్ణి బయటమొఖం చూడకుండా అంతులేని భయంతో పెంచాడు. కాస్తకూ, కూస్తకూ - బావచేతిలో రాముడికి కొరడా దెబ్బలు! అక్క సుశీలగూడ అసహాయస్థితిలోనే వుంది.

భీముడు పల్లెటూరివాడు. తల్లికి ఒక్కడే కొడుకు. నాటకాలంటే పిచ్చి! మంచి నటుడు! నాటక పోటీలలో బహుమతులుగూడా పొందాడు. సినిమా పిచ్చి పట్టింది. తల్లిమాటకూడా వినకుండా - తప్పించుకుని - మద్రాసుకు ప్రయాణమైనాడు.

రాముడికి పెళ్ళి చేయాలనుకున్నాడు పానకాలరావు. ఆ మిషతో కొంత డబ్బు రాబట్టవచ్చునని - మద్రాసులో ఒక ధనికుడు రంగనాథం ఏకైక పుత్రిక లీలను రాముడికిచ్చి చేయాలని సంకల్పం! లీల, ఆమె తండ్రి పిల్లవాణ్ణి చూడడానికి వచ్చారు. రాముడి వాలకం, బెరుకుతనం లీలకు నచ్చలేదు. రాముడికి గూడ చదువుకున్న పిల్లంటే భయమే! కాని బావ మాటకు ఎదురు చెప్పలేడు. లీల తండ్రిగూడ కూతురికి నచ్చజెప్ప జూచాడుగాని - ఆమె వినేట్టులేదు.

దీనికితోడు - రాముడికి మరో సంకటం వచ్చిపడింది. పెళ్ళి అయిన తరువాత మామ అల్లుళ్ళు ఏకమై తనకు నామం పెట్టవచ్చునని భయపడి పానకాలరావు రాముడితో ఆస్తి తనపేర కొంత, తన అక్క పేర కొంత వ్రాయించుకోవాలని ఏర్పాట్లు చేస్తుంటాడు.

రాముడికి ఏమీ పాలుపోదు. అసలు పెళ్ళే యిష్టంలేదు. పైగా ఆస్తిఅంతా బావ రాయించుకుంటే యిక తన గతి ? - అక్కకు చెప్పినా ఆమెమటుకు ఏ[illegible] జేయగలదు ? -

అర్థరాత్రివేళ రాముడు యిల్లువిడిచి పా[illegible] పోతాడు.

మద్రాసు చేరతాడు. సినిమాలకోసం భీముడు గూడ మద్రాసు చేరతాడు.

లీల బజారులో ఏవో కొనడానికి వస్తుంది. ఆమె చేతిసంచి ఒక దొంగ కొట్టేసి పారిపోతుంటే – భీముడు వెంటబడి పట్టుకుంటాడు. దొంగతో ముష్టియుద్ధం చేస్తాడు. లీల ఆశ్చర్యచకితురాలవుతుంది. భీముణ్ణి రాముడనుకుని – ఆనాడు పెళ్ళిచూపులనాడు – అమాయకంగా నటించి తనను మోసం చేశాడనుకుంటుంది. ఇంటికి తీసుకెళుతుంది. తెచ్చుకున్న డబ్బు అయిపోయి తిండికే బాధపడుతున్న భీముడు–ఆ రోజు లీల యింట్లో సుష్టిగా భోంచేస్తాడు. లీల అతనిపై తన ప్రేమ ప్రకటిస్తుంది. భీముడు సంధిగ్ధంలో పడతాడు.

మరునాడు వుదయం – రాముడికోసం వెతుకుతున్న పానకాలరావు లీల యింటికి వచ్చి భీముణ్ణిచూచి–రాముడనుకొని–యింటికి రమ్మంటాడు. భీముడికేమీ అర్థంగాదు. పానకాలరావు వాలకంచూచి – భయపడి – భీముడు దారిలో ఎలాగో అతని చేతుల్లోంచి తప్పించుకుని పారిపోతాడు.

అలా పారిపోయి – తన నాటకాల స్నేహితుడు– వుత్తమ హాస్యనటుడు – జయరాంను కలుసుకుంటాడు.

జయరాం ఒక సంకటస్థితిలో యిరుక్కుని వున్నాడు. తనకి ఏదో కంపెనీలో వుద్యోగమని అబద్ధమాడి – ఒక ముసలాయన ఏకైక పుత్రికని వివాహమాడాడు. అబద్ధం బయటపడే స్థితి వచ్చినప్పుడు ఇదిగో! మా కంపెనీ యజమానిని తీసుకువస్తానని వచ్చాడు. భీముడు ఒక సలహా చెబుతాడు. తానే ఆ కంపెనీ యజమానినని బొంకమంటాడు. ప్లాను బాగానే వుందని, యిద్దరూ – జయరాం మామగారింటికి వెళతారు.

ఆ మామగారు ఎవరోగాదు. రాముడి ఎస్టేటులో మేనేజరు. పానకాలరావు భృత్యుడు. భీముణ్ణిచూచి – ఆయనగూడా రాముడనుకుని పానకాలరావుకు వప్పజెబుతాడు. పానకాలరావు భీముణ్ణి యింటికి లాక్కెడతాడు.

ఇంటికి వెళ్ళగానే భీముడు అక్కడ కథంతా గ్రహిస్తాడు. పానకాలరావు బాధలు పడలేక రాముడనే వ్యక్తి పారిపోయాడని అర్థమవుతుంది. పానకాలరావుకి గుణపాఠం నేర్పాలని నిశ్చయించుకుంటాడు. అంతకంటే – రాముడుకోసం బెంగపెట్టుకున్న అతని అక్క సుశీల – ఆమె కొడుకు రవి – యిద్దరి దీనస్థితి చూచి

జాలిపడతాడు. తను రాముడుగానే అక్కడ వుండి పోతాడు.

పానకాలరావు మరునాడు వ్రాత కోతలకు ఏర్పాటు చేస్తాడు. భీముడు నిరాకరిస్తాడు. భీముడికి పానకాలరావుకి ముష్టియుద్ధందాకా వస్తుంది. పానకాలరావు విస్తుబోతాడు. రాముడికి కాబోయే మామ రంగనాథం అల్లుడికి పురిఎక్కించి వుంటాడని అనుకొని, ఎత్తుకు పైయెత్తు వేసి పని సాధించుకోవాలనుకొంటాడు. భీముడితో రాజీకి దిగుతాడు.

తన తమ్ముడి ధైర్యసాహసాలకు సుశీల విస్తుబోతుంది. భీముడు ఒక కథ అల్లుతాడు. ఎవరో గోసాయి తనకు తాయిత్తు కట్టాడని – దానితో తను పూర్తిగా మారిపోయానని చెబుతాడు.

యిక రాముడిసంగతి మారువేషంలో అటూ యిటూ తిరిగి–చివరికి భీముడి వూరు చేరతాడు. గ్రామస్థులు అతణ్ణి భీముడనుకుని పట్టుకెళ్ళి భీముడు తల్లి వెంకమ్మకు వప్పజెబుతారు. రాముడు తను భీముణ్ణి కాదని చెబితే – వాడి మతిపోయిందని – భూతవైద్యాలు చేయిస్తారు. ఆ బాధలు పడలేక – రాముడు తను భీముణ్ణేనని ఒప్పుకుని – అక్కడవుండి తోటి కూలీలతో పని పాటలకు నాగార్జునసాగరం వద్దకు పోతాడు.

అక్కడ శాంత అనే పిల్లతో పరిచయమై క్రమంగా పరిచయం ప్రణయంగా మారుతుంది.

శాంత బీదపిల్ల. ఆమెకు ఒక ముసలి అవ్వ వున్నది. ఆమె మతి భ్రమించిన స్థితిలో వుంటుంది. రాముణ్ణి చూడగానే ఎందుకో ఆమెలో పరివర్తన వస్తుంది. క్రమంగా ఆమె ఆరోగ్యం కోలుకుంటుంది.

రంగనాథం తన కూతురు పెళ్ళి జరిపించాలని, భీముడి దగ్గరకు వస్తాడు. కాని భీముడు సంధిగ్ధంలో పడతాడు. తన నిజస్వరూపం బయటపడితే – లీల ఆశాభంగం చెందుతుంది. ఆమె జీవితమే నాశనం అవుతుంది. అందువల్ల ఏవో సాకులు చెప్పి – పెళ్ళి ఏడాది దాకా వాయిదా వేస్తాడు. లీల చిన్నబుచ్చుకుంటుంది.

ఏదో పనిమీద – లీల, రంగనాథం నాగార్జున సాగరం వచ్చి – రాముడు శాంతతో చనువుగా వుండటం చూస్తారు. తనను మోసం చేస్తున్నాడని – లీల – అసలువిషయం శాంతతో చెబుతుంది. తాను పేదవాణ్ణని బొంకినా రాముడు యిప్పుడు తాను జమీందారు బిడ్డనని ఒప్పుకోక తప్పలేదు. కాని లీలను

మాత్రం తాను పెళ్ళిచేసుకొని మాట ఇవ్వలేదని చెబు తాడు. దానితో ఆ అమ్మాయి పెళ్ళికి ఒప్పుకుంటుంది. శాంత రాముణ్ణి ఎక్కువ ప్రేమించి ఒప్పుకుంటుంది.

అక్కడ భీముడి ప్రవర్తనకి పెద్ద పెది- చెదిరి గజపతి తన రాళ్ళను పడవేసి - అక్క తోపా, గుండెలతో నీతి ఉండాల్సి రావడం పెడతాడు.

మరింత అన్యాయం జరిగిందని గ్రహించిన భీముడు - తాను కొత్త అప్పు మరియి గడుసు పడుచు పడతని - ప్రేమించడానికి నిర్ణయించుకుంటాడు. తాను రాముణ్ణి గానీ - పెంపు చూడకుండా ఒక పత్రం వ్రాసి మరో ముక్కలో పెట్టి వెళ్ళిపోతాడు.

ఈ విషయం తెలిసి గజపతి భీముడు కోసం వెదుకుతాడు.

అదే సమయానికి - రాముడు ఇంటికి వస్తుం టాడు. భీముడనుకుని రాముణ్ణి పట్టుకుని - బంధించి - అతన్ని చంపడానికి ప్రయత్నిస్తాడు.

కాని - కథ మలుపు తిరుగుతుంది. రాముడు- భీముడు కలుసుకుంటారు. వాళ్ళు ఎలా విడిపోయారు? రాముడిగా ఉండి ఉండిన తెలిసిన భీముడు - చివరికి రాముణ్ణి ఎలా రక్షిస్తాడు? అసలా రహస్యం ఎలా బయట పడుతుంది?

ఈ వివరాలన్నీ - ఎంతో గుర్తుండిపోయే సన్నివే శాలతో కథావేగంతో నడిచే కథాగమనంతో - అద్భు తమంగా రూపొందించిన 'సురేష్ ప్రొడక్షన్సు' వారి 'రాముడు - భీముడు' చిత్రంలో చూడండి.

పాటలు

పాట 1 రచన : శ్రీ శ్రీ

పాడినది : ఘంటసాల, సుశీల & పార్టీ.

పురుషుడు : ఉందిలే మంచికాలం ముందు ముందు న

స్త్రీ : అందరూ సుఖపడాలి నంద నందనా ॥ఉందిలే॥
ఎందుకో సందేహా మెందుకో
రానున్న విందులో నీ వంతు అందుకో
ఆ రోజు అదిగో కలదు నీ యెదుట
నీవే రాజువట ॥ఉందిలే॥

వచనం: ఏ విఁటే విఁటే వీఁటి! మంచికాల
మంటున్నావ్ ? యెలా గుంటదో అది ?
యిశదంగా సెప్పు !

స్త్రీ : దేశ సంపద పెరిగే రోజు

పు : మనిషి మనిషిగా బ్రతికే రోజు

స్త్రీ : గాంధి మహాత్ముడు కలగన్న రోజు
నెహ్రూ అమాత్యుడు నెలకొల్పు రోజు

పు, స్త్రీ : ఆరోజెంతో దూరం లేదో రన్నయ్యో
అదిగో చూడు రేపే నేడు చిన్నయ్యో ॥ఆరోజెంతో॥

వచనం: బలే, బలే బాగా సెప్పావ్ ! కాని
అందుకు మనం ఏం సెయ్యాలో అదికూడా
నువ్వే సెప్పు !

పు : అందరి కోసం ఒక్కడు నిలిచి

స్త్రీ : ఒక్కని కోసం అందరూ కలిసి

పు : సహకారమే మన వైఖరి ఐతే
ఉపకారమే మన ఊపిరి ఐతే

పు, స్త్రీ : పేదా గొప్పా భేదం పోయి - అందరు
నీది నాదని వాదం మాని ఉందురు ॥ఆరోజెంతో॥

స్త్రీ : తీయగా బ్రతుకంతా మారగా - కష్టాలు
తీరగా సుఖశాంతు లూరగా

పు : ఆకాశ వీధుల ఎదురే లేకుండా
ఎగురును మన జెండా ! ॥ఉందిలే॥

పద్యాలు

పాడినది : మాధవపెద్ది

కురు వృద్ధుల్, గురు వృద్ధ బాంధవు లనేకుల్ చూచు
చుండన్, మదో
ద్ధురుడై - ద్రౌపది నిట్లు చేసిన ఖలున్ దుశ్శాసనున్
లోక భీకర లీలన్ వధియించి
లోక భీకర లీలన్ వధియించి తద్విపుల వక్షశ్శైలరక్తౌఘ
నిర్ఝర
మూర్వీపతి చూచుచుండ, అని నాస్వాదింతు నుగ్రాకృతిన్.
ధారుణి రాజ్య సంపద మదంబున, కోమలి కృష్ణజూచి
రంభోరు నిజోరు దేశమున నుండగ పిల్చిన యిద్దురాత్ము
దుర్వార మదీయ బాహుబలదర్పిత, చండ గదాభి ఘాత
భగ్నోరు తకోరు జేయుదు, సుయోధను నుగ్రరణాంత
రంబునన్ !

పాట 2. రచన : కొసరాజు

పాడినది : మాధవపెద్ది, జమునారాణి

పురుషుడు : సరదా సరదా సిగిరెట్టూ
ఇది దొరల్ తాగు బల్ సిగిరెట్టూ
పట్టుబట్టి ఒక దమ్ము లాగితే
స్వర్గానికె యిది తొలి మెట్టు ॥సరదా॥

స్త్రీ : కంపు గొట్టు యీ సిగిరెట్టు
దీన్ని కాల్చకోయీ నాపై ఒట్టు
కడుపు నిండునా కాలు నిండునా
వదిలి పెట్టవోయ్ ని పట్టు

పు : ఈ సిగిరెట్టుతో ఆంజనేయుడూ
లంకా దహనం చేశాడూ

స్త్రీ : ఎవడో కోతలు కోశాడూ

పు : ఈ పొగతోటీ గుప్పు గుప్పునా
మేఘాలు సృష్టించవచ్చూ

స్త్రీ : మీసాలు కాల్చుకోవచ్చూ
ఊపిరి తిత్తుల క్యాన్సరు కిదియే
కారణ మన్నారు డాక్టర్లూ

పు : కాదన్నారులే పెద్ద యాక్టర్లూ

స్త్రీ : పసరు పేరుకొని కఫము జేరుకొని
ఉసురు తీయు పొమ్మన్నారూ

పు : దద్దమ్మలు అది విన్నారూ
ప్రక్కనున్న వాళ్ళు సువాసనకు
ముక్కులు ఎగరేస్తారు
నీ వెరుగవు దీని హుషారు

స్త్రీ : థియేటర్లలో పొగ త్రాగడమే
నిషేధించినా రందుకే

పు : కలెక్షన్లు లేవందుకే
కవిత్వానికీ సిగిరెట్టు
కాఫీకే యిది తోబుట్టు

స్త్రీ : పైత్యానికి యీ సిగిరెట్టూ
బడాయి క్రిందా జమకట్టూ

పు : ఆనందానికి సిగిరెట్టు
ఆలోచనలను గిలకొట్టు

స్త్రీ : పని లేకుంటే సిగిరెట్టూ
తిని కూర్చుంటే పొగపట్టూ

పు : రవ్వలు రాల్చే రాకెట్టూ
రంగు రంగులా ప్యాకెట్లూ

స్త్రీ : కొంపలు గాల్చే సిగిరెట్టూ
దీని గొప్ప చెప్ప చీదర బుట్టూ

పాట 3 రచన : సి. నారాయణరెడ్డి

పాడినది : ఘంటసాల, సుశీల.

స్త్రీ : తెలిసిందిలే - తెలిసిందిలే
నెలరాజ - నీ రూపు తెలిసిందిలే ॥తెలిసిందిలే॥

చలిగాలి రమ్మంచు పిలిచిందిలే
చెలిచూపు నీపైన నిలిచిందిలే ॥చలిగాలి॥

పు: ఏముందిలే - ఇపుడేముందిలే
ఏముందిలే - ఇపుడేముందిలే
మురిపించు కాలమ్ము ముందుందిలే
నీ ముందుందిలే... ॥తెలిసిందిలే॥

స్త్రీ: వరహాల చిరునవ్వు కురిపించవా
పరువాల రాగాలు పలికించవా

పు: ఔనందునా - కాదందునా
ఔనందునా - కాదందునా
అయ్యారె విధిలీల అనుకొందునా అనుకొందునా
॥తెలిసిందిలే॥

స్త్రీ: సొగసైన కనులేమొ నాకున్నవి
చురుకైన మనసేమొ నీకున్నది

పు: కనులేమిటో - యీ కథ యేమిటో
శృతిమించి రాగాన పడనున్నది పడుతున్నది
॥తెలిసిందిలే॥

పాట 4 రచన: కొసరాజు

పాడినది: ఘంటసాల, మాధవపెద్ది

అల్లుడు: తగునా ఇది మామా - తమరే ఇటు బల్క నగున
తగునా ఇది మామా!
నిగమ మార్గములు తెలిసిన - నీవే ఇటులన జనునా
॥తగునా ఇది॥

అల్లుడనగ నెవడు - మీ అమ్మాయికి మగడు!
నీవు కాళ్ళు కడిగి - కన్యాదానము చేసిన ఘనుడు!
ఆ ఘనుని మీద అలుక బూన నేటికి - చీటికి మాటికి
॥తగునా॥

మామ: పో పో ర పొమ్మికన్! పో ఫో ఫో ర పొమ్మికన్
నా గృహమ్మునకు - భోజనమునకు - ఇక రావలదు
రా తగదు - ఛీ ఫో! పో ఫో!

అరెరే, ఎంతటి మోసకాడవుర
నాకే టోపీ వేసేవాడవుర
నాకే టోపీ వేసినావు ॥అరెరే॥

నీ సాహసము - పరిహాసము
నీ సాహసము - పరిహాసము
నిర్భాగ్యులతోటే సహవాసము!
సహించను - క్షమించను - యోచించను - నీమాటన్
వచ్చిన బాటన్ - పట్టుము వేగన్ ॥పో ఫో॥

అల్లుడు: కొడుకులు లేనందుకు - తల
కొరివి బెట్టువాడనే - నీకు కొరివి బెట్టువాడనే
డైరక్టుగ స్వర్గానికి - చీటి నిచ్చువాడనే
తల్లిలేని పిల్ల ఉసురు
తగులదె - వొంటిగ - ఉంచగ ॥తగునా॥

మామ : అరె – ఊరికి మొనగాడివె
పెద్దమిల్లు కెల్ల యజమానివె
నీ డాబుసరి – బతేబిత్తరి – నిజమ్మనని నమ్మితి పోకిరి
దురాత్ముడ – దుష్టాత్ముడ – గర్వాంధుడ – నీచుడ
యిప్పుడు తెలిసెన్ – నీ కథయెల్లన్ ॥పోఫోర॥

పాట 5. రచన : సి. నారాయణరెడ్డి

పాడినది : ఘంటసాల, సుశీల

ఆమె : అదే, అదే
అదే నాకు అంతు తెలియకున్నది
ఏదో లాగు మనసు లాగుతున్నది
అతడు : అదే, అదే, అదే
అదే ఎంత నేను తెలుసుకున్నది
అదే నీ వయసులోన వున్నది
నీ నడకలోన రాజ హంస అడుగులున్నవి
నీ నవ్వులోన సన్న జాజి పువ్వులున్నవి
ఆమె : ఏమేమి ఉన్నవి ఇంకేమి వున్నవి
ఈవేళ నా పెదవులేల వణకుతున్నవి
అతడు : అదే, అదే, అదే ఎంత నేను తెలుసుకున్నది
అదే నీ వయసులోన వున్నది
ఆమె : నీ చేయి తాకగానె యేదో హాయి రగిలెను
ఓయీ యని పిలవాలని ఊహ కలిగెను
అతడు : ఏమేమి ఆయెను ఇంకేమి ఆయెను
ఈవేళ లేత బుగ్గలెంత కందిపోయెను
ఆమె : అదే, అదే, అదే నాకు అంతు తెలియకున్నది
ఏదో లాగు మనసు లాగుతున్నది
అతడు : అదే ఎంత నేను తెలుసుకున్నది
అదే నీ వయసులోన వున్నది
ఇద్దరు : అదే, అదే, అదే.

పాట 6 రచన : కొసరాజు

పాడినది : ఘంటసాల సుశీల & పార్టీ

దేశమ్ము మారిందోయ్, కాలమ్ము మారిందోయ్
కష్టాలు తీరెనోయ్, సుఖాలు నీవేనోయ్ ॥దేశమ్ము॥
పురుషుడు: కొండలు కొట్టి కోరస్ : కొట్టి
డాములు కట్టి ,, కట్టి
నీళ్ళను మలిపి ,, మలిపీ
చేలను తడిపీ ,, తడిపీ
స్త్రీ : మురిసే పచ్చని రోజా మనకూ
వస్తుందోయ్ – వస్తుంది ॥దేశమ్ము॥
పు: కండల్ని కరగదియ్యి
బండల్ని విసరి వెయ్యి
నీదేశే పై చేయ్యా
స్త్రీ: భాగ్యాలు పండునోయీ, పాతళ్ళు నిండునోయీ
సిరులూ చిందునోయీ, ఆశలు అందునోయీ
చేయి చేయి కలపాలి – రావయా బావయ్యా ॥దేశమ్ము॥
పు: గ్రామాల బాగుచెయ్యి, దీపాల వెలుగు నియ్యి
స్త్రీ: వేనేలు నీకోయీ

పు: చిట్టి చీమలన్నీ పెద్దపుట్ట బెట్టు కాదా కాదా
ఎందరో తమ రక్తాన్ని చిందించిరి కాదా కాదా
స్త్రీ: అక్రమాలకు, అన్యాయాలకు ఆనకట్ట ఇదే ఇదే
పు: త్యాగమంటే ఇదే ఇదే - ఇదేనోయీ
ఐకమత్య మిదే ఇదే - ఇదే ఇదే నోయీ
స్త్రీ: అనుభవమ్ము నీదేనోయీ, ఆనందం నీదేనోయీ
నిజమా శ్రమ జీవివంటే - నీవేనోయీ నీవేనోయీ ॥దేశమ్ము॥

పాట 7 రచన: కొసరాజు

పాడినది: ఘంటసాల

పో మామ పొమ్మికన్ - పో పో మామ పొమ్మికన్
నా సమీపమునకిక రావలదు - రా తగదు
నీకు గల దురాశ వీడిపో ! ॥పో మామ॥
అల్లాటప్పగ ఎంచితివా - నన్నాకతాయిగా తలచితివా
ఏమనుకొంటివి - అపుడేమంటివి
కన్ను మిన్ను గానక - ఛీ అంటివి !
విసిగించకు - వేధించకు - బాధించకు యింకన్
చెప్పిన మాటన్ - చేయుము వేగన్ - పో బాల
ఛీ ! ఛీ ! పో మామ ! పొమ్మికన్ ! పో ! పో !

పాట 8

పాడినది: ఘంటసాల, సుశీల.

పురుషుడు: హాయ్ !
తళుకు తళుకుమని గలగల సాగే
తరుణీ యిటురావేమే - హాయ్ !
చెమకు చెమకుమని చిన్నారి నడకల చేరుకోవేమే
॥తళుకు॥
స్త్రీ: రమ్మనకు ! హాయ్ !
రమ్మనకు !
పగలే నను రా రమ్మనకు
విరిమొగ్గలు చూచే వేళ
చిరు సిగ్గులు పూచే వేళ ॥రమ్మనకు॥
పు: చీకటి ముసిరే దెన్నడు
నా చేతికి అందే దెన్నడు
హాయ్ !
సిగ్గులు తొలిగే దెన్నడు
నీ బుగ్గలు పిలిచే దెన్నడు
స్త్రీ: హాయ్ ! కదిలే కన్నులు మూసుకో
మదిలో మగువను చూసుకో ॥రమ్మనకు॥
పు: నిన్నటి కలలో మెత్తగా - నా
నిద్దుర దోచితి వెందుకు
మొన్నటి కలలో మత్తుగా
కను సన్నలు చేసితి వెందుకు
స్త్రీ: అంతకు మొన్నటి రాతిరి
కిలికింతలు [illegible] ॥రమ్మనకు॥


Rooplata
రాముడు

